మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి సంపుటి : 14 సంచిక :29 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 04-07-2025 పేజీలు :8 వెల : 3 రూ

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ




హైదరాబాద్, జులై 03: హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మహేశ్వరంలో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహేశ్వరంలో మలబార్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించబోతున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామన్నారు. మహేశ్వరంలో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారినా మన పారిశ్రామిక పాలసీలు మార్చలేదని గుర్తు చేశారు. పెట్టుబడులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు వెళుతున్నామని వివరించారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై నమ్మకం ఉంచి యూనిట్ ఏర్పాటు చేసిన మలబార్ గ్రూప్‌నకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే గురువారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దిగిన ఆయనకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. అనంతరం నగరంలోని తాజ్ కృష్ణ హెూటల్‌కు ఖర్గే చేరుకున్నారు. అయితే మంత్రి పదవి ఆశించి భంగపడ్డ పలువురు ఎమ్మెల్యేలతో ఖర్గే భేటీ కానున్నారు. అందుకోసం వారికి ఖర్గే అపాయింట్‌మెంట్ ఇచ్చారు. కాగా, ఆది శ్రీనివాస్, బాలు నాయక్, మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రేమ్ సాగర్ రావు, సుదర్శన్ రెడ్డి, తదితరులు ఇప్పటికే తాజ్ కృష్ణా హెూటల్‌కు చేరుకున్నారు. అలాగే తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ వీసీ అల్దాస్ జానయ్య సైతం ఖార్గేతో భేటీ కానున్నారు. జులై 4వ తేదీన నగరంలోని ఎల్బీ స్టేడియంలో పార్టీ కార్యకర్తలతో భారీ సభ జరగనుంది. ఈ సభకు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఆ సందర్భంగా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు క్యాడర్‌కు ఆయన దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి భారీగా కేడర్‌ను ఈ సభకు తరలించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. మరోవైపు శుక్రవారం జరగనున్న ఈ సభకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.

2లో

## కజకిస్తాన్ కాన్సిలేట్ హెడ్‌కు డిప్యూటీ సీఎం ప్రత్యేక విందు..



హైదరాబాద్‌లోని కజకిస్తాన్ రిపబ్లిక్ కాన్సిలేట్ హెడ్ నవాబ్ మీర్ నాసిర్, ఆయన కుటుంబానికి తన అధికారిక నివాసంలో ప్రత్యేక విందు ఆతిధ్యాన్ని ఇచ్చారు తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. ఈ సమావేశంలో భట్టి, నాసిర్ మధ్య ప్రస్తుత ప్రపంచ రాజకీయ, వాణిజ్య పరిణామాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. అలాగే కజకిస్తాన్‌లో ఔషధ తయారీ కేంద్రం ఏర్పాటు కోసం హైదరాబాద్‌కు చెందిన %మీాచీ% లాబొరేటరీస్, కజకిస్తాన్ ఇన్వెస్ట్ మధ్య ఇటీవల జరిగిన అవగాహన ఒప్పందం గురించి నాసిర్.. డిప్యూటీ సీఎంకు వివరించారు. అటు కజకిస్తాన్‌లో వైద్య విద్యాసంస్థ, ఆసుపత్రి ఏర్పాటుకు సంబంధించి అపోలో హాస్పిటల్స్ గ్రూప్ %జజూా% డాక్టర్ శ్రీనివాస్ రావుతో జరుగుతున్న చర్చలపై నాసిర్ ఓ అప్‌డేట్‌ను భట్టీ విక్రమార్కకు ఇచ్చారు. అంతేకాకుండా హైదరాబాద్, కజకిస్తాన్‌లోని అల్మట్టి మధ్య విమాన సర్వీసుల ప్రతిపాదనపై జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్‌లోని ఎయిర్‌లైన్ మార్కెటింగ్ హెడ్ ఆనంద ఆచార్యతో సమావేశం అయ్యానని.. పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తానని ఉప ముఖ్యమంత్రికి తెలిపారు నాసిర్. హైదరాబాద్, తెలంగాణ అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకున్నా.. అందుకు పూర్తి సహాయసహకారాలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే కజకిస్తాన్‌ను సందర్శించాలని మర్యాదపూర్వకంగా ఉపముఖ్యమంత్రిని నాసిర్ కోరారు. కాగా, తను, తన కుటుంబానికి ప్రత్యేక ఆతిధ్యాన్ని ఇచ్చినందుకు గానూ డాక్టర్ నాసిర్.. భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు.




## తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక!

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అనారోగ్యంతో ఇటీవల మరణించిన సంగతి తెలిసిందే. దీంతో ఆ సీటు ఖాళీ అయి ఉపఎన్నిక అనివార్యమైంది. ఇప్పుడు ఆ ఉపఎన్నికను కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. గ్రేటర్ పరిధిలోని సీటు కావడంతో ఈ ఎన్నిక ప్రాధాన్యత సంతరించుకుంది. 2023 ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్‌లో కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలవకపోవడం ఆ పార్టీని ఇబ్బంది పెట్టింది. ఇప్పుడు ఆ లోటును తీర్చుకోవాలన్న పట్టుదలతో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై స్పెషల్ ఫోకస్ పెట్టింది.



## అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన కేసీఆర్

దీంతో సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో కేసీఆర్ చేరారు. కేసీఆర్ వెంట ఆయన కుటుంబ సభ్యులు ఉన్నారు. మరికాసేపట్లో కేసీఆర్ ఆరోగ్యంపై హెల్త్ బులెటిన్‌ను వైద్యులు విడుదల చేసే అవకాశముందని తెలుస్తుంది. మరోవైపు కేసీఆర్ ఆసుపత్రిలో చేరడంతో.. సోమాజిగూడకు భారీ ఎత్తున బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు చేరుకుంటున్నారు. యశోద ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులు మోహరించారు.

## హ్యామ్ రోడ్లు.. త్వరలోనే టెండర్లకు పిలుపు:

పోస్టింగ్స్, ప్రమోషన్స్ ఇచ్చామని.. గత ప్రభుత్వం కనీసం ఏఈలను కూడా రిక్రూట్ చేయలేదని విమర్శించారు. రోడ్లు వేసేది ప్రజల కోసమని.. తమకు పేరు కోసం కాదన్నారు. మూడున్నరేళ్లలో ఆర్‌అండ్‌బీ ద్వారా 12 వేల కిలోమీటర్ల రోడ్లు పూర్తి చేస్తామని ప్రకటించారు. రోడ్డు ప్రమాదాల మృతుల సంఖ్య తెలుగు రాష్ట్రాల్లో ఎక్కువ ఉందన్నారు.

## కాజీపేట వెంకటలక్ష్మి కూరగాయల మార్కెట్ మీద అధికారుల చిన్న చూపు

### నార్లగిరి రామలింగం మాజీ కార్పొరేటర్



**కాజిపేట్ జులై 3 (నమస్తే హైదరాబాద్ ):** కాజీపేట వెంకటలక్ష్మి కూరగాయల మార్కెట్ విషయం లో బిజెపి సీనియర్ నాయకులు నార్లగిరి రామలింగం మాట్లాడుతూ అనేకసార్లు కాజిపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కి వినతి పత్రాలు అందజేస్తూనే ఉన్నాము. కానీ అధికారులు అ పత్రాలను చూసి చూడనట్టుగా ముఖం చాటేస్తున్నారు. దీనివల్ల రోడ్ల పైన చిరు వ్యాపారులు కూరగాయలు అమ్మడంతో మార్కెట్లోకి ఎవరూ రావడం లేదని మార్కెట్లోని వ్యాపారులు జరగడం కష్టంగా ఉంది. దీనిని వీలైనంతవరకు ఈ రెండు మూడు రోజుల్లో పరిష్కరించాలని కాజీపేట కమిషనర్ ని హెచ్చరిస్తున్నారు. లేనియెడల వెంకటలక్ష్మి కూరగాయల మార్కెట్ వ్యాపారులచే కాజీపేట మున్సిపల్ కార్పొరేషన్ను ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాము. చేతకాకపోతే కమిషనర్ తక్షణమే రీజన్ చేయాలని డిమాండ్ చేస్తున్నా. అని అన్నారు.

ఈ కార్యక్రమానికి చుట్టుపక్క గ్రామాల ఆసాములు మరియు వ్యాపారస్తులు సహకరించాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు చాంద్ పాషా, మార్కెట్ అధ్యక్షులు నిషాని బిక్షపతి, ఏసు, కలమ్మ ,కొమరమ్మ ,స్వరూప, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ ను విజయవంతం చేద్దాం

### వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సద్దాం హుస్సేన్

**వేలేరు జూలై 3 (నమస్తే హైదరాబాద్ ):** హైదరాబాద్ ఎల్బీ స్టేడియం లో జూలై 4 రోజున టీపీసీసీ అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరుగుతున్న భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్న ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే పాల్గొని ప్రసంగిస్తారు. ఈ యొక్క సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి రాష్ట్ర మంత్రులు అందరూ, ఎంపీ లు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే లు, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వివిధ విభాగాల రాష్ట్ర చైర్మన్లు పాల్గొంటారు, కావున నియోజక వర్గ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ మైనార్టీ సెల్, కిసాన్ సెల్, అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు, నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయలని సద్దాం హుస్సేన్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు జెట్టి అరవింద్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అక్కల ప్రశాంత్, యువనాయకులు కూరపాటి శ్రీకాంత్, శివప్రసాద్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి నూతన అధ్యక్షులు రామచందర్ రావు ను సత్కరించిన ఎన్ వి ఎస్ ఎస్. ప్రభాకర్, వంగాల సంతోష్ గుప్తా





**ఉప్పల్, జూలై 3 ( నమస్తే హైదరాబాద్ ):** బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచందర్ రావు ను గురువారం తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ , రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా లు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ రామచందర్ రావు నాయకత్వంలో తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని వెల్లడించారు. అనంతరం రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన రామ్ చంద్రరావు నాయకత్వంలో పార్టీ మరింత అభివృద్ధిని సాధిస్తుందని రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తాళ్ల బాలకృష్ణ గౌడ్,వల్లపు జగన్ యాదవ్, శాఖ రవి, మామిళ్ళ సుధాకర్ యాదవ్, దర్శనల సుధాకర్ పాల్గొన్నారు.

## నాచారం డివిజన్ ను నెంబర్ -1 డివిజన్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, జూలై 3 ( నమస్తే హైదరాబాద్ ):** నాచారం డివిజన్లో 75 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు.

సావర్కర్ నగర్ రోడ్ నెంబర్-3 లో, ఎరుకల బస్తీ, శ్రీరామ్ నగర్, వి ఎస్ టి. కాలనీలలో నూతన సిమెంటు రోడ్డు



నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాబోయే కొద్ది రోజుల్లో నాచారం డివిజన్ ను నెంబర్-1 డివిజన్ గా తీర్చిదిద్దేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని తెలియజేశారు. త్వరలోనే పటేల్ కుంట చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగింపు పనులు ప్రారంభిస్తామని, రాబోయే రోజుల్లో చెరువులోకి మురుగునీరు రాకుండా చేస్తామని తెలియజేయడమైనది. కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి నిధులు తీసుకువచ్చి సమస్యను పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ. బాలకృష్ణ, ఏఈ. వినీత్, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్, బారాసా నాయకులు కార్యకర్తలు, సావర్కర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ఎరుకల బస్తి వాసులు, శ్రీరామ్ నగర్ కాలనీవాసులు, వి ఎస్ టి. నగర్ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 203 నూతన అడ్మిషన్లు

### అత్యధిక అడ్మిషన్లు చేసి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిన ఏకైక పాఠశాల





**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మండల కేంద్రంలో కలెక్టర్ మరియు డీఈఓ ఆదేశాల మేరకు ఏప్రిల్ మాసం నుండి ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి తిరుమలగిరి మరియు చుట్టుపక్కల ఉన్న గ్రామాలు కలిపి 650 పైన నివాసాలను ఉపాధ్యాయులు సందర్శించడం జరిగినది.

ఉపాధ్యాయులంతా నాలుగు టీములుగా ఏర్పడి ప్రతి ఇంటికి సమాచారాన్ని సేకరించారు

దాదాపు 350 మంది విద్యార్థుల సమాచారాన్ని సేకరించి మూడు విడతలుగా ఇంటింటికి తిరిగి సమాచార సేకరణ చేసి రెండవ దఫా మొబైల్ ద్వారా మాట్లాడడం మూడవ దశ ఇంటికి వెళ్లి అడ్మిషన్ ఫామ్ నింపుకోవడం జరిగినది .తదుపరి జూన్ 1వ తేదీ నుంచి విద్యార్థులు తల్లిదండ్రులు ఆధార్ కార్డుతో పాఠశాలకు హాజరు కావాలని కోరగా జూన్ 1 నుంచి జూలై మూడవ తేదీ వరకు మొత్తం 203 మంది నూతన అడ్మిషన్లు తీసుకోవడం మొత్తం విద్యార్థుల సంఖ్య 4602024-25విద్యా సంవత్సరంలో 74 మంది పదవ తరగతి పరీక్షలు హాజరై నూటికి నూరు శాతం ఫలితాలు సాధించడం విద్యార్థులు క్రమశిక్షణలో ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవడం కార్పొరేట్ స్కూల్ స్థాయిలో పాఠశాలలో వసతులు కల్పించడం అన్నిటి ఫలితంగా మరియు

ఉపాధ్యాయులు ఎండాకాలం సెలవుల్లో కూడా ప్రతి ఇల్లు తిరగడం పాఠశాల గొప్పతనాన్ని వివరించడం వల్ల ఈ విజయం సాధించడం జరిగినది.

ఈ విజయములో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేయుచున్నాము జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి మండల విద్యాశాఖ అధికారి విద్యార్థినీ విద్యార్థులు వాళ్ళ తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం పూర్వ విద్యార్థులు పుర ప్రముఖులు పత్రికా విలేకరులు అందరికీ పేరుపేరునా వందనాలు అభివందనాలు తెలియజేస్తున్నాము.

# టి ఎక్స్ హాస్పిటల్స్‌లో అరుదైన చికిత్స

**హైదరాబాద్, జూలై 3 ( నమస్తే హైదరాబాద్ ):** బంజారాహిల్స్ లోని టి ఎక్స్ హాస్పిటల్స్ లో వైద్యులు అరుదైన, ప్రాణాంతక గర్భధారణ సమస్యను విజయవంతంగా నిర్వహించి తల్లి, ఆమె ఇద్దరు శిశువుల ప్రాణాలను కాపాడారు. ఈ కేసులో ప్లసెంటా పెర్క్రేటా అనే తీవ్రమైన సమస్య కనిపించింది.ఇది ప్లసెంటా గర్భాశయాన్ని దాటి మూత్రాశయం మరియు సర్విక్స్ (గర్భాశయ ముఖం) వరకు పెరిగి వెళ్లే అరుదైన పరిస్థితి,ఆయేషా సిద్ధికా (29), జహీరాబాద్‌కు చెందినవారు, 28 వారాల గర్భంతో డీసీడీఏ ( డి సి డి ఏ ) ట్విన్ బిడ్డలతో తరచూ రక్తస్రావంతో బాధపడుతూ టి ఎక్స్ హాస్పిటల్స్ లో చేరారు. గతంలో ఆమెకు రెండు సిజేరియన్ డెలివరీలు, గర్భాశయంపై సర్జరీ జరగడంతో పరిస్థితి అత్యంత క్లిష్టంగా మారింది. మొదట అల్ట్రాసౌండ్‌లో అనుమానాస్పద ప్లసెంటా సమస్యలు కనిపించగా, ఎంఆర్ఐ స్కాన్ ద్వారా గ్రేడ్ %×ు% ప్లసెంటా ప్రీవియా మరియు ప్లసెంటా పెర్క్రేటా నిర్ధారణ అయింది. ప్లసెంటా పూర్తిగా గర్భాశయాన్ని కవర్ చేస్తూ

<u>గర్భధారణ కేసులో తల్లి, ఇద్దరు శిశువుల ప్రాణాలను కాపాడిన వైద్యులు ప్లసెంటా పెర్క్రేటా, బ్లాడర్ ఇన్వేజన్, ట్విన్ ప్రెగ్నెన్సీ కలగలిపిన అత్యంత సంక్లిష్టమైన కేసును విజయవంతంగా నిర్వహించిన బంజారాహిల్స్ టి ఎక్స్ హాస్పిటల్స్ టీం</u>







మూత్రాశయం లోపలకి కూడా ప్రవేశించింది.
౧–ప్రపంచవ్యాప్తంగా అరుదైన పరిస్థితి
ట్విన్ ప్రెగ్నెన్సీ ౦ ప్లసెంటా పెర్క్రేటా ౦ బ్లాడర్ ఇన్వేజన్ కలిపిన పరిస్థితి ప్రపంచవ్యాప్తంగా ప్రతి 50,000 గర్భధారణల్లో ఒక్కసారి మాత్రమే జరుగుతుంది.ఒక నిర్ణయాత్మక చర్య %–% మూడు ప్రాణాల రక్షణ,మొదటగా, రక్తస్రావాన్ని నియంత్రించేందుకు డాక్టర్. అవినాష్ దాల్ (సీనియర్ కన్సల్టెంట్ %–% వాస్కులర్ సర్జన్), క్యాథ్ ల్యాబ్‌లో రెండు కామన్ ఇలియాక్ ఆర్టరీల్లో బాలూన్ క్యాథెటర్‌లు వేశారు. డాక్టర్. శృతి పలకొళ్ల, డాక్టర్ . సుధ ఎస్ (గైనకాలజీ %౮% అబ్‌స్టెట్రిక్స్ కన్సల్టెంట్లు) శస్త్రచికిత్స ప్రారంభించారు. ప్లసెంటా పూర్తిగా కవర్ చేసిన గర్భాశయం పై కత్తిరించడం కూడా ప్రమాదకరం, అందుకే రియల్‌టైమ్ అల్ట్రాసౌండ్ సహాయంతో సురక్షితమైన స్థలంలో ఖచ్చితమైన కోత చేశారు. ఒక 1 కిలో పురుష శిశువు, 760 గ్రాముల ఆడ శిశువు విజయవంతంగా జన్మించారు. వెంటనే బాలూన్‌లను వేగంగా వాపింపజేసి రక్తస్రావాన్ని నియంత్రించారు.
తర్వాత: సిజేరియన్ హిస్టరెక్టమీ (గర్భాశయ తొలగింపు) నిర్వహించబడింది.ప్లసెంటా మూత్రాశయాన్ని ఆక్రమించడంతో, దాదాపు 20% బ్లాడర్ టిష్యూను రిపేర్ చేయాల్సి వచ్చింది. డాక్టర్. హిదాయతుల్లా, (సీనియర్ కన్సల్టెంట్ %–% యూరాలజీ) చురుకైన పర్యవేక్షణలో, డాక్టర్. రాజేష్ మద్దతుతో విజయవంతమైంది.అంతేకాక, ప్రొఫెసర్. డాక్టర్ డివిఎల్ నారాయణ రావు (సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ) డాక్టర్. అనిల్ జంపాని, (కన్సల్టెంట్ సర్జన్) లు జీ.ఐ (గ్యాస్ట్రోఇంటెస్టినల్) అత్యవసర పరిస్థితుల కోసం బ్యాకప్‌గా సిద్ధంగా ఉన్నారు. ఇదొక అధిక ప్రమాద స్థితిలో కీలకమైన ప్రణాళిక భాగం
శస్త్రచికిత్స సమయంలో మరియు తర్వాతి ఐసీయూ సంరక్షణను డాక్టర్ ఏడుకొండలు (సీనియర్ కన్సల్టెంట్ %–% అనస్థీషియా %౮% క్రిటికల్ కేర్) మరియు డాక్టర్ సందీప్ (కన్సల్టెంట్ %–% అనస్థీషియా %౮% క్రిటికల్ కేర్) లు ఎంతో నిబద్ధతతో నిర్వహించారు.తల్లి %–% పిల్లలు ఆరోగ్యంగా బయటపడి%౯% ఆశగా వెలిగిన కుటుంబం,ఈ ఆపరేషన్ అనంతరం 10 రోజుల పాటు కంటినస్ పర్యవేక్షణ తర్వాత, జూన్ 28న ఆయేషా గారిని ఆరోగ్యంగా డిశ్చార్జ్ చేశారు.ఇది కేవలం ఒక ఆపరేషన్ కాదు, మేము ఒక తల్లిని, రెండు పసిపిల్లలను %–% ఒక కుటుంబాన్ని తిరిగి జీవితం వైపు తీసుకెళ్లిన ఘట్టం" అని డాక్టర్ . శ్రీకాంత్ వొడ్నాల అన్నారు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, టి ఎక్స్ హాస్పిటల్స్,
నేపథ్యంలో ఉన్న విశేషమైన నేతృత్వం
ఈ వైద్య విజయం సాధ్యపడటానికి
చైర్మన్, డాక్టర్. కీర్తికారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ దీపక్ రాజు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, రవీందర్ రెడ్డి, శ్రీకాంత్ వొడ్నాల,చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, నవ్య %–% యూనిట్ హెడ్, టి ఎక్స్ హాస్పిటల్స్, బంజారాహిల్స్ నాయకత్వ బృందం కీలకంగా నిలిచింది.హైదరాబాద్‌లోనే అత్యాధునిక మాతృత్వ సేవలు, అత్యవసర వైద్యసహాయం అందుబాటులో ఉందని ఈ విజయం నిరూపిస్తోందని టి ఎక్స్ హాస్పిటల్స్ మేనేజ్మెంట్ టీం అన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా క్యాంప్ ఏర్పాటు

## ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ జక్కుల




**కాజిపేట్ జులై 3 (నమస్తే హైదరాబాద్ ):**లయన్స్ క్లబ్ అఫ్ కాజీపేట వారి ఆధ్వర్యంలో డాక్టర్ విశ్వనాథం రావు ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ కాజీపేట్ పేదల కొరకు మెగా క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగినది.. ముఖ్య అతిథిగా జక్కుల రవీందర్ కార్పొరేటర్ డాక్టర్ సుష్మిత మరియు లయన్స్ క్లబ్ జిల్లా గౌవర్నర్ డాక్టర్ ఆర్య విచ్చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ జక్కుల రవీందర్ మాట్లాడుతు లయన్స్ క్లబ్ వారు చేపడుతున్న సేవా కార్యక్రమలు చాలా అద్భుతంగా ఉన్నాయి అదే విదంగా ఈ సేవా కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా చెయ్యాలని కోరారు. లయన్స్ క్లబ్ అఫ్ కాజీపేట వారు ఇలాంటి ఉచిత కార్యక్రమాలు చేస్తున్నందుకు క్లబ్ వారిని అభినదించారు. ఈ కార్యక్రమం లో అతిధిగా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఆర్య , ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ సుధాకర్ రెడ్డి సెకండ్ వాయిస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ హరికిషన్ రెడ్డి ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ వెంకటేశ్వరరావు , ఆర్ సి మరియు జెడ్ సి పాల్గొనడం జరిగింది.. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ కాజీపేట అధ్యక్షులు క్షీరసాగర నరేష్ , సెక్రటరీ రాజు చారి , కోశాధికారి సాలమన్ విజయ్ కుమార్ , పాస్ట్ ప్రెసిడెంట్ గాజుల రఘు ,.కమాటం శ్రీనివాస్ , బైరి సారంగ బాబు , ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన లయన్ మిత్రులందరికీ ధన్యవాదములు. సదా లయనిజం సేవలోక్షీరసాగర నరేష్ – ప్రెసిడెంట్‌రాజు చారి – సెక్రటరీ సాలమన్ విజయ్ కుమార్ – కోశాధికారి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కొండాపూర్ లో స్మశాన వాటికను అభివృద్ధి చేయండి : ఎమ్మెల్యే గాంధీకి వినతి



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** కొండాపూర్ లో స్మశాన వాటికలను అభివృద్ధి చేయాలనీ ఆదివారం డివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్, ప్రేమ్ నగర్ కాలనీ వాసులు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీని ఆయన నివాసంలో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సమక్షంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని శ్రీ హరిశ్చంద్ర హిందూ స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని ,ప్రహరి గోడ ను నిర్మాణం చేపట్టి , మంచి నీటి వసతి కోసం బోర్ సౌకర్యం కల్పించాలని అదేవిధంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తూ విధి దీపాలను ఏర్పాటు చేయాలని, బర్నింగ్ ఫ్లాట్ ఫార్మ్ లను ఏర్పాటు చేయాలని కోరారు.దీంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ స్మశాన వాటిక ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, స్మశాన వాటికలో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన స్మశాన వాటిక ను త్వరలోనే అభివృద్ధి చేస్తామని, అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని,అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీ హరిశ్చంద్ర హిందూ స్మశాన వాటిక ప్రెసిడెంట్ శ్రీనివాస్ చౌదరి ,వైస్ ప్రెసిడెంట్ తిరుపతి, జనరల్ సెక్రెటరీ సంతోష్, ట్రెజరర్ రాజు, రమేష్ పటేల్, వెంకటేశ్వర రావు, కట్ట శ్రీనివాస్, యాదగిరి, దామోదర్, మహేందర్, ప్రభాకర్ , శివ ,రాజేష్, రమేష్ ,సతీష్, బాలు, వీరభద్ర రెడ్డి మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మారోజు కృష్ణయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ దొంతరి హరి శంకర్ రెడ్డి

**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ ఏ బయోసైన్స్ ఉపాధ్యాయులుగా సేవలందించిన, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత మారోజు కృష్ణయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా ఎం కన్వెన్షన్ నందు ఘనంగా అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొని కృష్ణయ్య కు శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.మారోజు కృష్ణయ్య నిరంతర సేవలు, విద్యార్థుల ప్రగతికి చేసిన కృషి అందరి ప్రశంసలను పొందింది. విద్యా రంగంలో ఆయన చేసిన సేవలు మరింత మంది ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలవాలని పలువురు అభిప్రాయపడ్డారు. విద్యార్థులు స్వయంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఆలోచనాత్మక సంభాషణలు, కృతజ్ఞత గీతాలు సమర్పిస్తూ తమ అనుబంధాన్ని ప్రదర్శించారు.
ఈ కార్యక్రమంలో ఎంఈఓ,బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, నాయకులు జావీద్ ఖాన్,



ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్, పి ఆర్ టి యు రాష్ట్రనాయకులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమ్మేళన సభను జయప్రదం చేయాలి

కల్వకుర్తి, జూలై 3 కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో శుక్రవారం నిర్వ హించే కాంగ్రెస్ గ్రామకమిటీ అ ధ్యక్షుల సమ్మేళనం సభను విజ యవంతం చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి కో రారు. సమ్మేళన సభకు ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గె హాజరుకా నున్నారని పేర్కొన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ముఖ్య నా యకుల సమావేశం నిర్వహిం చారు.్ నియోజకవర్గంలోని పలువురికి మంజూ రైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం ఎమ్మె ల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్, కల్వ కుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కు మార్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జీవ్‌కుమార్ యాద వ్, ఎస్టీ, ఎస్సీ మానిటరింగ్, విజిలెన్స్ కమిటీ సభ్యుడు జిల్లెల్ల రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమకాంత్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షు డు కాయితి విజయ్‌కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షు డు శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, జ మ్ముల శ్రీకాంత్, పుస్తకాల రాహుల్, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం నేతన్నలకు రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తిరుమలగిరి మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గురువారం నాడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు మందుల సామెల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా పద్మశాలి సంఘం మండల శాఖ అధ్యక్షులు చింతకింది మురళి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం నేతన్న బాధలను గాధలను చూసి చలి0చి పోయి రుణమాఫీ చేశారని వారన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చారని వారన్నారు ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో రుణపడి ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో చింతకింది సోమనారాయణ అంజయ్య మద్దూరు రాములు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం భారీ బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్

**సూర్యాపేట జిల్లా, (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మండలంలోని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా సభాస్థలి పరిశీలనలో భాగంగా వచ్చిన జిల్లా జాయింట్ కలెక్టర్ రాంబాబు ఆకస్మికంగా సందర్శించారు.

ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బహిరంగ సభ కొరకు ఈనెల 14వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఉన్నందున మున్సిపల్ పరిధిలోని పాలిటెక్నిక్, వ్యవసాయ మార్కెట్, స్థలాన్ని పరిశీలించారు, అక్కడనుండి తాసిల్దార్ కార్యాలయం పక్కన గల స్థలాన్ని వారు పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కొరకు అందరూ తమ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు,తాసిల్దార్ హరిప్రసాద్, ఆర్ ఐ, లు ,జార్జ్ రెడ్డి,సుజిత్ రెడ్డి. సర్వేర్ అలెన్ జోసెఫ్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




# విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

ఆసిఫాబాద్‌రూరల్, జూలై 3 ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే సూచించారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామంలోని తెలంగాణ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి నదీం అహ్మద్‌తో కలిసి వంటశాల, నిత్యావసర సరుకుల నాణ్యత, బియ్యం నిల్వలు, వండిన ఆహారాన్ని, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, వంట సరుకులను క్రమపద్ధతిలో అమర్చుకొని వంటలు వినియోగించాలని తెలిపారు. ప్రతిరోజు మెనూ ప్రకారం విద్యార్థినులకు పోషకాహారం అందించాలని, విద్యార్థినులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. గురుకుల పాఠశాల భవనం, ఆవరణ పరిశుభ్రంగా ఉండే విధంగా పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని సూచించారు. తరగతిలో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించాలని ఆదేశించారు. అనంతరం ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థులతో కలిసి వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పాఠశాల ఆవరణలోని ఖాళీస్థలాల్లో పండ్ల మొక్కలు, పూల మొక్కలు నాటి సంరక్షించాలని, బెండకాయ, వంకాయ, బీరకాయ, టమాట ఇతర మొక్కలు నాటాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

# స్వచ్ఛ్ ఆటోలను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్**,శేరిలింగంపల్లి స్వచ్ఛ్ శేరిలింగంపల్లికి అందరూ కృషి చేయాలని శేరిలింగంపల్లి హాఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. గురువారం హాచందానగర్ సర్కిల్ హా మియాపూర్ మెట్రో స్టేషన్ నుండి బిహెచ్ఈఎల్ హాచౌరస్తా వరకు అదేవిధంగా హాసైబర్ టవర్స్ నుండి హైటెక్స్ వరకు ఇరువైపుల ప్రధాన రహదారులలో పారిశుధ్య నిర్వహణకు హాకేటాయించిన 3 చెత్త ఆటోలను డీసీ హామోహన్ రెడ్డి,ఏఎంఓహెచ్ డా. హారవి,,కార్పొరేటర్ హానార్నె శ్రీనివాస రావులతో కలిసి జెండా ఊపి ఎమ్మెల్యే గాంధీ హాప్రారంభించారు. ఈ సందర్భంగా వారికి ఆటోకు చెందిన కీస్ అందజేశారు.అనంతరం ఆయన హామాట్లాడుతూ హాప్రభుత్వం స్వచ్ఛ హైదరాబాద్ స్వచ్ తెలంగాణ నినాదంతో గ్రేటర్ హైదరాబాద్ లో ఏ ప్రాంతంలో అయినా చెత్త రోడ్డు పక్కన వేయకూడదని ఉద్దేశంతో ఎన్నో చెత్త ఆటోలను తీసుకొచ్చి చెత్తను సేకరించడం జరుగుతుందన్నారు. రహదారులలో ఎప్పటికప్పుడు చెత్త చెదారం తొలగించి రోడ్ల ను పరిశుభ్రంగా ఉంచాలని ,లబ్ధిదారులకు జీవనోపాధి లభిస్తుంది అని ,వారి జీవితాల్లో వెలుగు నింపినట్లు ఉంటుంది అని, హాఅదేవిధంగా ఆటోలు కాలనీలలో ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించి డంప్ యార్డ్ కి తరలిస్తారని, వీధులలో పేరుకుపోయిన చెత్తకుప్పలను కుడా తొలగిస్తారని, స్వచ్ఛ కాలనీలు గా తీర్చిద్దిదటంలో ఎంతో ప్రాముఖ్యత వహిస్తాయని, ప్రతి కాలనీ పరిశుభ్రత పాటించినప్పుడే రోగాలను దరిచేరుకుండా చేయగలమని ప్రజలందరూ దీనికి సహకరించి ప్రతి ఒక్కరు ఇంట్లోని చెత్తను జిహెచ్ఎంసి నుంచి వచ్చిన ఆటోలో మాత్రంమీ హావేయాలని ఎమ్మెల్యే గాంధీ చెప్పారు. స్వచ్ఛ శేరిలింగంపల్లికి హాప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హాశానిటేషన్ సూపర్ వైజర్ శ్రీనివాస్ హానాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,నర్సింహ గౌడ్, నర్సింహ, నిఖిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఏ, బి, సి, డి వర్గీకరణ ప్రకారం ఎన్నికలు నిర్వహించాలి



**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి బీసీ ఫెడరేషన్ కులాల సమితి ఆధ్వర్యంలో ఈ నెల 24న హైదరాబాదులో "డాక్టర్స్ సేవా అవార్డ్స్" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడనుంది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి , పీసీసీ అధ్యక్షుడు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ ,పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారని బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగుల స్వామి, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ఎల్సోజు నవీన్ కుమార్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ "స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించాలంటే ఏ, బి, సి, డి వర్గీకరణ ఆధారంగా కోటాలు అమలు చేయడం అత్యంత అవసరం అన్నారు. బీసీల హక్కుల పరిరక్షణ కోసం ఈ వర్గీకరణ అమలు తప్పనిసరి" అని పేర్కొన్నారు. పిసిల అభివృద్ధి దేంగా తమ సంఘం ముందుకు వెళుతుందని వారు తెలిపారు. ఈనెల 24న జరిగే డాక్టర్ సేవా అవార్డ్స్ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, బీసీ సంఘం నాయకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో బీసీ ఫెడరేషన్ కులాల సమితి తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు కొత్తపెల్లి ఉపేందర్,కండె బాబురావు వేల్పుల వెంకన్న, భూతల మహేష్, వేల్పుల రమేష్,అమరేందర్ తదితరు బీసీ నాయకులు పాల్గొన్నారు.

# దీనబంధుకాలనీలో స్వైరవిహారం చేస్తున్న వీధి కుక్కలు

### 8 మందిని కరిచిన కుక్కలు






**కూకట్ పల్లి (నమస్తే హైదరాబాద్) :** దీనబంధుకాలనీలో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. కాలనీ వీధుల్లో ఇష్టారీతిన సంచరిస్తూ స్థానికులను నోటకరచి గాయపరుస్తున్నాయి. గురువారం మతిస్థిమితం కోల్పోయిన కుక్క వరుసగా ఎనిమిది మందిని కరవడం స్థానికంగా కలకలం రేపింది. స్థానికులు కొందరిని కుక్కలు రక్తం వచ్చేలా కరవడంతో బస్తీవాసులు భయంతో బెంబేలెత్తిపోయారు. సమాచారం తెలుసుకున్న కాలనీ సొసైటీ అధ్యక్షులు ఎం.మహేందర్ నాయక్ హుటాహుటిన అక్కడికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. కుక్క కాటుకు గురైన పలువురిని ఆయన పరామర్శించారు. విషయాన్ని కూకట్ పల్లి సర్కిల్ ఇంచార్జ్ వెటర్నరీ డాక్టర్ దీపాన్కర్ ను ఆయన ఫోన్ లో సంప్రదించి సమస్య తీవ్రతను డాక్టర్ కు వివరించారు. సిబ్బందిని పిలిపించి ఇష్టారీతిన సంచరిస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్న శునకాలను బంధించారు. కుక్క కాటుకు గురైన వారు ఆందోళన చెందకుండా వెంటనే చికిత్స తీసుకోవాలని డాక్టర్ దీపాన్కర్ సూచించారు. అనవసరమైన భయాందోళనలను విడిచిపెట్టి సరైన చికిత్స తీసుకోవడం వల్ల ప్రమాదం ఉండదని చెప్పారు. వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవడంతోపాటు వైద్యుల సూచనలను పాటించి ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని ఎం.మహేందర్ నాయక్ కోరారు.

# రానున్న మూడు రోజుల పాటు తెలంగాణకు వర్షసూచన

రుతుపవన ద్రోణి ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. గురువారం నుంచి రానున్న మూడు రోజుల పాటు ఈ వర్షాలు కొనసాగనున్నట్టు అధికారులు వెల్లడించారు. గురువారం ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయని అధికారులు తెలిపారు. శుక్రవారం ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, నిజామాబాద్, ములుగు, సంగారెడ్డి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది.ఈ వర్షాలకు ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ వివరించింది. రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. వర్షాలు పడేప్పుడు చెట్ల కింద నిల్చోవద్దని అధికారులు సూచిస్తున్నారు. అదే విధంగా భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. మాన్‌సూన్ సీజన్ కావడంతో..

# కాలి బిందెలతో నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జులై 03:** తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గత పది రోజుల నుండి మంచి నీళ్ల రాక ఇబ్బందులు పడుతున్నారని కాలనీ మహిళలు , యువకులు గురువారం కాలి బిందెలు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ గత పది రోజులుగా నీళ్లు రాకపోవడంతో ఆటోలు టాటా ఏసీలలో బోరు కానుండి నీళు తెచ్చుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని నెలల నుండి ఇదే సమస్య ఉన్న అధికారులు శాశ్వత పరిష్కారం చేయడం లేదని మండిపడుతున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శికి ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని మరియు బోర్ కాలిపోయిందని ఇలా సాకులు చెపుతూ కాలం గడుపుతున్నారని మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిరసనకారులు బొంకురి వీర సోవమ్మ , బొంకురి సునీత, బొంకురి వెంకటమ్మ, ఆకారం ముత్తమ్మ



, తడకమల్ల నరసమ్మ, బాలమ్మ, వెంకటమ్మ, బేబీ , వనిత మధు, సురేష్, మనోహర్, సన్నీ, గోపి ,ప్రభు, బన్నీ ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా పాటించాలి

## మండల వైద్యాధికారి డాక్టర్ నాగరాజు





**నాగారం, నమస్తే హైదరాబాద్: (జులై 03)** ప్రతి ఒక్కరూ వర్షాకాలంలో వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను కూడా పాటించాలని మండల వైద్యాధికారి డాక్టర్ నాగరాజు అన్నారు. గురువారం మండల పరిధిలోని పసునూర్ మోడల్ స్కూల్లో విద్యార్థులకు సీజనల్ వ్యాదుల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాకాలంలో ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. పరిసరాలల్లో నీరు నిల్వ ఉంటే దోమలు వ్యాప్తి చెందుతాయని అవి కుట్టడం వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి వ్యాదులు సోకుతాయన్నారు. ఈ వ్యాదులు ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చేందుతాయన్నారు. వర్షాకాలంలో నీరు కలుషితం కావడం వలన, కలుషితమైన ఆహార పదార్థాలు, ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన టైఫాయిడ్, నీళ్ల విరేచనాలు, బంక విరేచనాలు, కలరా సంభవించే ఆస్కారం ఉందన్నారు. ప్రతి ఒక్కరు వర్షాకాలంలో పరిశుభ్రత పాటించాలని, నీళ్లు కాచి వడబోసి త్రాగాలని,వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎపిడమాలజిస్ట్ డాక్టర్ సతీష్‌గౌడ్, డాక్టర్ శ్రావణ్‌కుమార్, సీహెచ్‌వో మాలోతు బిచ్చునాయక్, ప్రిన్సిపాల్ చంద్రబాబు, సూపర్ వైజర్ రామచంద్ర, వైద్య సిబ్బంది సుమ, లక్ష్మీ బాయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వరి నాట్లు వేసి కాలనీ వాసులు నిరసన

## రోడ్లు చినుకు పడితే చిత్తడే

## 5 వవార్డ్ నాగమయ్య గుడికి వెళ్ళే దారి కి సీసీ రోడ్ వేయాలి





**నమస్తే హైదరాబాద్ :** హుజూర్ నగర్ పట్టణంలోని 5 వార్డ్ నాగమయ్య గుడికి వెళ్ళే దారి బురదమయంగా మారడం తో బుధవారం కాలనీవాసులు బురదరోడ్లపై నాట్లు వేసి నిరసన చ?తెలిపారు. గతంలో సిసి రోడ్డు వేయాలని స్తానిక ప్రజా ప్రతినిధులకు, మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. కొద్దిపాటి వర్షం వచ్చిన రోడ్ బురద మయంగా మారి కాలనీవాసులు తీవ్రం ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా స్కూల్ పిల్లలు వృద్ధులు జారి పడి ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు.మునిసిపల్ అధికారులు తక్షణమే సీసీరోడ్ వేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు యరగాని శ్రీనివాస్ గౌడ్, చిలకరాజు లింగయ్య ,గంధం శ్రీనివాస్, అష్రఫ్ అలీ, ఆత్కూరి రంగారావు, కృష్ణారెడ్డి ,మీసాల సైదులు, శ్రీనివాస్ చారి ,శ్రీనివాస్ రెడ్డి ,రామారావు, బ్రహ్మాచారి, ఉపేందర్ ,సర్దార్, ముసుకుల పాపిరెడ్డి,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# డివార్మింగ్ ను సన్న జీవాల రైతులు సద్వినియోగం చేసుకోవాలి.. ఏ డి ఏ డాక్టర్ చెన్నకేశవులు

**నమస్తే హైదరాబాద్ :,** వలేటివారిపాలెంపోకూరి మాల్యాద్రి,మండలంలోని సమీరపాలెం గ్రామములో ఉచిత నట్టల నివారణ కార్యక్రమానికివలేటివారిపాలెం ఏరియా పశు వైద్యాశాల సహయ సంచాలకులు డాక్టర్ ఇ. చెన్నకేశవులు బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా సంవత్సరములో రెండు సార్లు నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తున్నారనీ చెప్పారు. సన్న జీవాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని సంవత్సరములో గొర్రెలు, మేకలకు నాలుగు సార్లు డివర్మింగ్ మందులు తాపించడం వలన గొర్రెలు ఆరోగ్యం గా ఉండి త్వరగా చూడు కట్టడం ఆరోగ్యం గా ఉండే పిల్లలు పుడుతాయని తెలియజేసారు. ప్రస్తుతం మండలంలో అన్నీ గ్రామాలలో నోటి జబ్బు (నీలి నాలుక ) వ్యాధికి ముందస్తుగా టీకాలు వేయించుకోవాలని సన్న జీవాల రైతులకు అవగాహన కల్పించారు .కార్యక్రమంలో సమీరపాలెం గ్రామ సర్పంచ్ నవులూరి. రాజ రమేష్ , ఇన్చార్జి పోకూరు పశు వైద్యులు డాక్టర్ యస్. సుధాకర్, సమీరపాలెం రైతు సేవా కేంద్రం పశు వైద్య సహాయకులు డి. చౌడయ్య, రైతులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేత

**నమస్తే హైదరాబాద్ :** పోకూరి మాల్యాద్రి,అమ్మా వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ డాక్టర్ బివి రమణ అమ్మ వర్ధంతినీ పురస్కరించుకుని నలదలపూరు మోడల్ ప్రైమరీ పాఠశాలకు రూ.5000 ల విలువకలిగిన నోటు పుస్తకములు ,పెన్నులు,పెన్సిల్స్ పలకలు విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమం లో పాఠశాలలో పోతులూరి,ఉపాధ్యాయులు రమణమూర్తి, జేజినారాయణ, కల్పన,రాధ , గ్రామ ప్రజలు తల్లితండ్రులు రమణని ఘనంగా సన్మానించారు.



# త్వరలో పొదిలి ఒంగోలు రహదారి విస్తరణ




**నమస్తే హైదరాబాద్ :** .20 మీటర్ల రోడ్డు (66అడుగులు) వెడల్పు కి అధికారుల ప్రతిపాదనరోడ్డు కి ఇరువైపుల 5అడుగుల డ్రైనేజ్ కాలువలు 5అడుగుల ఫుట్ ఫత్ లు మరియు 3.5 అడుగుల డివైడర్ తో సెంటర్ లైటింగ్ తో రోడ్డు కి ప్రతిపాదనకాటూరి వారి పాలెం నుండి కొత్తూరు అడ్డరోడ్డు సెంటర్ వరకు రోడ్డు విస్తరణ మరియు అభివృద్ధిపెద్ద బస్టాండ్,చిన్న బస్టాండ్,మారిపూడి అడ్డరోడ్డు,విశ్వనాథపురం సెంటర్లో,కొత్తూరు అడ్డరోడ్డు జంక్షన్,రథం సెంటర్,కాటూరి వారిపాలెం మరియు జంక్షన్ లో ఆకర్షణీయంగా ఏర్పాటు కి ప్రతిపాదనలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల వాగ్దానం లో భాగంగా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు పనులు ముందుకు కదలడం తో పాటు మరొక హామీ అయిన డ్రైనేజ్ మరియు రోడ్డు పనులకు అధికారులు ప్రతిపాదనలు తయారుచేశారుఅలాగే ఇంకొక హామీ అయిన పొదిలి రింగ్ రోడ్డు నీ ఏర్పాటు చేసి ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీర్చాలని ప్రజలు కోరుకుంటున్నారు....

# బ్రీత్ ఏనలైజర్( డ్రంక్ అండ్ డ్రైవ్) మిషన్ డొనేట్ చేసిన లారీ మరియు మినీ లారీ యూనియన్ సభ్యులు



**నమస్తే హైదరాబాద్ :** కంభం బెస్తవారిపేట మండలం లారీ మరియు మినీ లారీ యూనియన్ సభ్యులు బెస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం డి.ఎస్.పి యు నాగరాజు సమక్షంలో. మార్కాపురం సబ్ డివిజన్ ఆఫీసు నందు .బ్రీత్ ఏనలైజర్(డ్రంక్ అండ్ డ్రైవ్) మిషన్ యూనియన్ సభ్యులు మార్కాపురం డిఎస్పి గారికి అందజేశారు అభినందిన డి.ఎస్.పి

కంభం బేస్తవారిపేట లారీ మరియు మినీ లారీ యూనియన్ సభ్యులు పోలీస్ డిపార్ట్మెంట్ కు సహకరించి నందుకు యూనియన్ సభ్యులను మార్కాపురం డి.ఎస్.పి యు నాగరాజు అభినందించి హర్షం వ్యక్తం చేశారు

లారీ యూనియన్ సభ్య లను ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చి పోలీస్ డిపార్ట్మెంటుకు సహకరించాలని మార్కాపురం డిఎస్పి తెలిపారుఈ కార్యక్రమంలో కంభం మండలం లారీ యూనియన్ ప్రెసిడెంట్ %చీ%.శ్రీనివాసులుబేస్తవారిపేట మినీ లారీ ప్రెసిడెంట్ రఫీ . మరియు కమిటీ మెంబర్లు పాల్గొన్నారు...

# 8న చేతి వృత్తిదారుల సమస్యలపై జిల్లా కలెక్టర్, ఆర్డీఓ కార్యాలయాల ఎదుట జరిగే "ధర్నా" లను జయప్రదం చేయండి

చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు సి. లింగమయ్య

**నమస్తే హైదరాబాద్ :**
8న చేతి వృత్తిదారుల సమస్యలపై జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట జరిగే "ధర్నా" లను జయప్రదం చేయాలని చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు సి. లింగమయ్య పిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో చేతి వృత్తిదారుల సమాఖ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సి వి హరికృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సి. లింగమయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం 56 కుల, వృత్తుల కార్పోరేషన్లను ఏర్పాటు చేసి నిధులు కేటాయించకుండా మోసం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మెరుగైన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని చేతి వృత్తి దారులకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం గడిచినా అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను చేతి వృత్తి దారులందరికీ వర్తింప జేయాలని, కులం పేరుతో సామాజిక వివక్షతతో జరిగే దాడుల నుండి కాపాడటానికి సామాజిక భద్రతా చట్టాన్ని తీసుకొని వచ్చి అమలు చేసి వృత్తిదారులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ చేతి వృత్తిదారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈనెల 8వ అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే "ధర్నా" లో చేతి వృత్తిదారులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.
అప్లై చేసుకున్న చేతి వృత్తి దారులందరికీ వయస్సుతో నిమిత్తం లేకుండా స్వంత పూచికత్తుతో బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ కార్పోరేషన్ల ద్వారా రూ.2 లక్షలకు




తగ్గకుండా సబ్సిడి రుణాలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు స్థలం ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేసి వాగ్దానాలతోపాటు సూపర్ సిక్స్ వాగ్ధానాలను చేతి వృత్తి దారులందరికీ వర్తింపజేయాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన చేతి వృత్తిదారులకు పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. సామాజిక అణిచి వేతతో కులం పేరుతో చేస్తున్న దాడులనుండి కాపాడడానికి సామాజిక భద్రతా చట్టాన్ని తీసుకొని వచ్చి అమలు చేసి చేతి వృత్తిదారులకు రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు బంగారు భాష రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు సి నాగప్ప నాయి బ్రాహ్మణ వృత్తిదారుల సమాఖ్య నగర అధ్యక్షులు గోవిందరాజులు గొర్ల మేకల పెంపకదారుల సంఘం నాయకులు బండివెంకట్రాముడు సిరాము చేతి వృత్తిదారుల సమాఖ్య గౌరవాధ్యక్షులు ఈశ్వరమ్మ నగర అధ్యక్షులు టిసి భూషణ, తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు



**నమస్తే హైదరాబాద్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరమైన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు," సుపరిపాలనలో తొలి అడుగు " కార్యక్రమాన్ని ప్రారంభించారు. అందులో భాగంగా పామూరు మండలంలోని బోట్లగూడూరు గ్రామంలో సపరిపాలనలో తొలి అడుగు లో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని కనిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజలు ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వ ఏడాది పాలన గురించి, ఎమ్మెల్యే స్థానిక నాయకులతో వివరించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, దీపం పథకం, యువతకు ఉద్యోగాలు, రైతు సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. అనంతరం ప్రజల వద్ద వచ్చినటువంటి సమస్యలను అధికారులకు తెలిపి సత్వరంగా సమస్యలు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు, సీనియర్ యువ నాయకులు యారవ శ్రీనివాసులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం :





**నమస్తే హైదరాబాద్ :**
సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు పెద్దకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ బుధవారం అమరావతి దిడుగు గ్రామాల్లో సుపరిపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు
ప్రతి ఇంటిలో ఉన్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని మై టిడిపి యాప్ లో స్వయంగా వారి సమస్యలను నమోదు చేసిన ఎమ్మెల్యే
తొలి అడుగులో భాగంగా వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించిన ఎమ్మెల్యే.
పేదరికానికి కూడా ముగింపు ఇచ్చేలా మద్దతు ధరలు, పంటబీమా, ఉచిత బోర్‌వెల్లు పెన్షన్లు, ఆరోగ్యశ్రీ, %ూఎజ%ల్లో మెరుగైన సేవలు విద్యార్థులకు విద్యా దీవెన, స్కూళ్ల ఆధునికీకరణ,మహిళలకు డ్వాక్రా బలోపేతం, ఉచిత రేషన్, మహిళా భద్రత,యువతకు స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ అవకాశాలు, తాగునీటి పథకాలు, గ్రామీణ రహదారుల అభివృద్ధి, స్మార్ట్ గ్రామాల దిశగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్న ఎమ్మెల్యే.

రానున్న ఐదు సంవత్సరాల్లో రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి చేసేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్న ఎమ్మెల్యే.
సంవత్సరాల కాలంలో పెదకూరపాడు నియోజకవర్గంలో 85 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను చేశామన్న ఎమ్మెల్యే.
రానున్న నాలుగు సంవత్సరాల్లో భారీగా నిధులు తెచ్చే విధంగా ప్రణాళికా బద్ధంగా పని చేస్తామన్న ఎమ్మెల్యే.
ఇది మొదటి అడుగు మాత్రమేనని రాబోయే నాలుగేళ్లు అభివృద్ధి పథంలో తిరుగులేని ప్రయాణం చేస్తామన్న ఎమ్మెల్యే.
లిప్రతి సమస్యకు పరిష్కారమే లక్ష్యంగా ప్రతి ఇంటికీ అభివృద్ధే గమ్యంగా పని చేస్తామన్న ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, మాజీ అధ్యక్షులు రమేష్, గల్లా బాబురావు, బెల్లంకొండ గోపాలరావు, ఏటుకూరి రత్నకుమార్, ఏటుకూరి గంగ, మేదరమెట్ల సౌమిత్ మక్కిన సాగర్, గల్లా శివ నాగరాజు, గంగినేని లీలావతి, ముంతాజ్, కల్పన, పద్మలత ఇంకా వివిధ హెూదాల్లో ఉన్న ప్రధాన మండల నాయకులు కార్యకర్తలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రతినిధులు





**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదేశానుసారం సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో అంబడపూడి గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలతో ముఖాముఖిగా చర్చించిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రతినిధులు.
సంవత్సర కాలంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసిన సంక్షేమ అభివృద్ధిని అమలు చేసిన కూటమి ప్రభుత్వం అందించిన పథకాల గురించి వివరించి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు
సూపర్ సిక్స్ పథకాలు తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, దీపం పథకం, యువతకు ఉద్యోగలు 16,347 పోస్టులు డీఎస్సీ, పోలీస్ శాఖలు నియమకాలు పారిశ్రామిక రంగాల్లో అనేకమందికి ఉపాధి కల్పించటమే ప్రభుత్వ ధ్యేయమని తెలియజేశారు
గుంతలు లేని రోడ్లను గుంతల రహిత రోడ్లే లక్ష్యంగా చేసుకొని రాష్ట్రంలో అన్ని రోడ్లు నిర్మాణం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు
ఈ కార్యక్రమంలో అచ్చంపేట మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం గ్రామ కమిటీ అధ్యక్షులు పారుపల్లి స్వామి యూనిట్ ఇన్చార్జి కొమ్మవరపు దెబ్బయ్య క్లస్టర్ ఇంచార్జి ఎడ్లపల్లి బుచ్చిబాబు యూనిట్ ఇంచార్జ్ వాసిరెడ్డి రవి యూనిట్ మచ్చ నవీన్ సర్పంచ్ మచ్చ సూరయ్య డిసీ చైర్మన్ పసుపులేటి పాపిరెడ్డి తిరువాయి పార్టీ ఆంజనేయులు మండల నాయకులు తాళ్లూరు సుబ్బారావు చిమట శ్రీనివాసరావు %ఎదీ% బంకు వెంకీ టిఎన్ఎస్ఎఫ్ కోట చంటి
బోదెల సంభిరెడ్డి దుద్దులు గంగయ్య యేసుపోగు నాగయ్య ఎనుముల నాగరాజు చిలకా లక్ష్మయ్య చిలక శ్రీనివాసరావు కోట శ్రీను కొమ్మవరపు ప్రసాద్ కొమ్మవరపు గంగయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రవీణ్





**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు పాలకేంద్రం వద్ద నూతన వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ 40 లక్షల రూపాయలతో నిర్మించనున్న వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే.శిథిలావస్థకు చేరిన వంతెనను పునర్నించాలని గతంలో ఎమ్మెల్యేని కోరిన స్థానిక నాయకులు.

నూతన వంతెన నిర్మాణం కోసం నిధులను కేటాయించి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే. లిరానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసేలా కృషి చేస్తామన్న ఎమ్మెల్యే.లిఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, మాజీ అధ్యక్షులు రమేష్, బెల్లంకొండ గోపాలరావు, గల్ల బాబురావు, ముంతాజ్, ఇంకా యూదా హెూదాల్లో ఉన్న ప్రధాన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



HAPPY BIRTHDAY
LEADAR
04
July
MV CREAITION
9010206545
శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
...మీ తీగల సత్యనారాయణ టి.ఆర్.ఎస్. గ్రామశాఖ అధ్యక్షులు

# సినిమా



## థియేటర్స్ దద్దరిల్లాల్సిందే..!

రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న రాజా సాబ్ సినిమా కోసం రెబల్ ఫ్యాన్స్ అంతా ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. సలార్, కల్కి సినిమాలతో భారీ హిట్స్ అందుకున్న ప్రభాస్ నుంచి వస్తున్న సినిమా కావడంతో ఈ సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి. సలార్ సినిమా రూ. 700కోట్లకు పైగా వసూల్ చేసింది.. అలాగే కల్కి సినిమా రూ. 1000కోట్లకు పైగా వసూల్ చేసి నయా రికార్డ్ క్రియేట్ చేసింది. ఇక ఇప్పుడు మారుతి దర్శకత్వంలో రాజా సాబ్ గా రానున్నాడు ప్రభాస్. ఇప్పటికే రాజా సాబ్ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సినిమాలో ప్రభాస్ డ్యూయల్ రోల్ లో కనిపించనున్నాడు. అలాగే ఈసినిమాలో ప్రభాస్ కు జోడీగా ముగ్గురు అందాల భామలు నటించనున్నారు. రాజా సాబ్ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిధి కుమార్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇటీవలే రాజా సాబ్ సినిమా నుంచి టీజర్ ను విడుదల చేశారు. రెబల్ స్టార్ ఫ్యాన్స్ ప్రభాస్ ను ఎలా చూడాలనుకుంటున్నారో మారుతి ప్రభాస్ ను అలా చూపించారు. వింటేజ్ ప్రభాస్ కనిపించాడు. హారర్ కంటెంట్ తో పాటు మారుతి మార్క్ కామెడీ కూడా రాజా సాబ్ లో అదిరిపోతుందని టీజర్ చూస్తే అర్థమవుతుంది. కాగా ఈ సినిమాలో స్పెషల్ సాంగ్ లో బాలీవుడ్ అందాల భామ స్పెషల్ సాంగ్ చేస్తుందని తెలుస్తుంది.ఆమె ఎవరో కాదు.. బాలీవుడ్ స్టార్ హీరోయిన్, స్టార్ హీరో సతీమణి కరీనా కపూర్. ఇప్పటికే ఈ అందాల భామను చిత్రయూనిట్ సంప్రదించిందని తెలుస్తుంది. ప్రభాస్ కు బాలీవుడ్ లోనూ క్రేజ్ ఉన్న విషయం తెలిసిందే.. రాజా సాబ్ సినిమా పాన్ ఇండియా మూవీగా విడుదల చేయనున్నారు. బాలీవుడ్ లో సినిమాకు మరింత మైలేజ్ రావాలంటే రాజా సాబ్ సినిమాలో స్పెషల్ సాంగ్ కరీనాతో చేయించాలని మారుతి నిర్ణయించాడని తెలుస్తుంది. ఇందుకు ఆమె గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చిందని అంటున్నారు. త్వరలనే దీనిపై క్లారిటీ రానుంది. ఈ సినిమా డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది.



## ఉదయాన్నే ఖాళీ కడుపుతో బ్లాక్ కాఫీ లాగించేస్తున్నారా..?



మనలో చాలా మంది ఉదయాన్నే చాయ్, కాఫీ ఏదో ఒకటి తాగందే బండి కదలదు. అయితే, ఈ మధ్య కాలంలో చాలా మంద బ్లాక్ కాఫీ తాగడం అలవాటుగా మారింది. ఉదయం లేవగానే వేడి వేడిగా బ్లాక్ కాఫీ తాగుతున్నారు. ఉదయాన్నే ఇలా కాఫీ తాగితే నిద్ర మత్తు తొలగిపోతుంది, శరీరానికి తేలికగా అనిపిస్తుంది, ఏకాగ్రత పెరుగుతుంది.. రోజు ఆరంబానికి కావాల్సిన కొత్త ఉత్సహం అందిస్తుందనే నమ్మకంతో చాలా మంది దీనిని తమ డైలీ రొటీన్‌గా మార్చేసుకుంటున్నారు. అయితే, ఖాళీ కడుపుతో బ్లాక్ కాఫీ తాగడం ఆరోగ్యానికి మంచిదేనా.. ? ఈ విషయంలో ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారో ఇక్కడ తెలుసుకుందాం%ొ%బ్లాక్ కాఫీలో కెఫీన్ ఉంటుంది. ఇది శరీరానికి శక్తిని పెంచడానికి, ఏకాగ్రతను మెరుగుపరచడానికి తోడ్పడుతుంది. అంతేకాదు.. మానసిక స్థితిని కూడా మెరుగు చేస్తుంది. జీవక్రియను వేగవంతం చేస్తుంది..తద్వారా బరువు తగ్గడానికి కూడా తోడ్పడుతుంది. కానీ, ఖాళీ కడుపుతో బ్లాక్ కాఫీ తాగడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఖాళీ కడుపుతో బ్లాక్ కాఫీ తాగడం వల్ల అసిడిటీ పెరుగుతుంది. శరీరంలో కార్టిసాల్ హార్మోన్‌ను పెంచుతుంది. తద్వారా ఒత్తిడి, మానసిక సమస్యలు తలెత్తుతాయి. ఖాళీ కడుపుతో కాఫీ తాగడం వల్ల చురుకుదనం పోయి వింత భయం కలుగుతుంది. అల్సర్లు వంటి జీర్ణ సమస్యలు ఉన్న వారు దీనికి దూరంగా ఉండాలి.ఖాళీ కడుపుతో ఈ కాఫీ తాగడం వల్ల కడుపులో పూత, పేగు రుగ్మతలు తలెత్తే ప్రమాదం ఉంటుందని సూచిస్తున్నారు. బ్రేక్‌ఫాస్ట్ తర్వాత ఎలాంటి టీ, కాఫీ తాగినా ప్రమాదం ఉండదని వైద్యులు చెబుతున్నారు. ఈ విషయాలన్నీ కేవలం అవగాహన కోసం మాత్రమే. ఎలాంటి సమస్య తలెత్తినా వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

## ఈ లక్షణాలు కనిపిస్తే నిర్లక్షం వద్దు.. గుండెలో అడ్డంకులు కావొచ్చు..



కొవ్వు, కొలెస్ట్రాల్, ఇతర పదార్థాలు గుండె సిరల్లో అంటే కరోనరీ ధమనులలో పేరుకుపోయినప్పుడు.. దానిని గుండెలో అడ్డంకి అంటారు. ఈ పరిస్థితిని "అథెరోస్క్లెరోసిస్" అని కూడా అంటారు. ఈ నిక్షేపం క్రమంగా రక్త ప్రవాహాన్ని నెమ్మదిస్తుంది. దీని కారణంగా గుండెకు తగినంత ఆక్సిజన్, పోషకాలు లభించవు. కాలక్రమేణా అడ్డంకులు పెరిగితే గుండెపోటు లేదా గుండె ఆగిపోయే ప్రమాదం కూడా ఉంది. తరచుగా ఈ సమస్య నెమ్మదిగా అభివృద్ధి చెందుతుంది. దాని లక్షణాలు ప్రారంభంలో చాలా తక్కువగా లేదా అసాధారణంగా ఉండవచ్చు. దీని కారణంగా ప్రజలు ఈ సమస్యని విస్మరిస్తారు. గుండెలో అడ్డంకులు ఎందుకు ఏర్పడతాయి. దాని లక్షణాలు ఏమిటి? దానిని ఎలా నివారించవచ్చో తెలుసుకుందాం.గుండె మూసుకుపోవడానికి అనేక కారణాలు ఉండవచ్చు. వాటిలో ప్రధానమైనది చెడు జీవనశైలి. అధిక నూనె, కొవ్వు పదార్థాలు, ధూమపానం, మద్యపానం, వ్యాయామం లేకపోవడం, నిరంతర ఒత్తిడి కూడా ఈ సమస్యకు ప్రధాన కారణాలు. దీనితో పాటు అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, మధుమేహం కూడా ఈ సమస్యకు ప్రధాన కారణాలు. జన్యుపరమైన అంశాలు కూడా ఒక వ్యక్తిలో ఈ సమస్యను కలిగిస్తాయి. ముఖ్యంగా కుటుంబంలో ఎవరికైనా ఈ గుండె జబ్బులు ఉంటే.. వయస్సుతో పాటు, సిరల వశ్యత తగ్గుతుంది. ఇది అడ్డుపడే ప్రమాదాన్ని పెంచుతుంది. ఈ కారణాలను సకాలంలో గమనించకపోతే.. ఈ సమస్య తీవ్రంగా మారవచ్చు. ప్రాణాంతకం కూడా కావచ్చు. గుండె ఆగిపోవడం లక్షణాలు ఏమిటి? రాజీవ్ గాంధీ హాస్పిటల్‌లోని కార్డియాలజీ విభాగానికి చెందిన డాక్టర్ అజిత్ జైన్ గుండెపోటు లక్షణాల గురించి వివరిస్తూ వ్యక్తి శారీరక స్థితి, అడ్డంకి తీవ్రతపై ఆధారపడి ఉంటాయి. ప్రారంభంలో తేలికపాటి అలసట లేదా శ్వాస ఆడకపోవడం వంటి చిన్న ఫిర్యాదులు ఉండవచ్చు. వీటిని ప్రజలు తరచుగా విస్మరిస్తారు. గుండెలో అడ్డంకి పెరగడం ప్రారంభించినప్పుడు ఛాతీలో నొప్పి, ఒత్తిడి లేదా మండుతున్న అనుభూతి కలుగుతుంది.ముఖ్యంగా నడుస్తున్నప్పుడు లేదా కఠినమైన పని చేస్తున్నప్పుడు ఈ నొప్పి ఎడమ చేయి, మెడ, దవడ లేదా వీపు వరకు వ్యాపిస్తుంది.దీనితో పాటు అలసట, భయము, చెమటలు పట్టడం, తల తిరగడం, శ్వాస ఆడకపోవడం, క్రమరహిత హృదయ స్పందన రేటు వంటి లక్షణాలు కనిపించవచ్చు. కొంతమంది నిద్రపోతున్నప్పుడు కూడా ఛాతీలో భారంగా అనిపించవచ్చు. అలాంటి లక్షణాలు పదే పదే కనిపిస్తే.. అది గుండె మూసుకుపోయిందనడానికి సంకేతం కావచ్చు. అటువంటి పరిస్థితిలో వెంటనే వైద్యుడిని సంప్రదించి తనిఖీ చేయించుకోవడం మంచిది.

## ఇంగ్లండ్‌లో సిక్సర్ల వర్షం కురిపిస్తున్న 14 ఏళ్ల కుర్రాడు



ఇంగ్లండ్ అండర్-19తో జరుగుతున్న యూత్ వన్డేలలో భారత ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ అదరగొడుతున్నాడు. తన మెరుపు బ్యాటింగ్‌తో ఇంగ్లండ్ గడ్డపై పరుగులు వరద పారిస్తున్నాడు. మూడో వన్డేలో ఈ 14 ఏళ్ల కుర్రాడు కేవలం 31 బంతుల్లో 86 పరుగులు చేసి సెన్సేషన్ క్రియేట్ చేశాడు. వైభవ్ కేవలం 20 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అతని ఇన్నింగ్స్‌లో తొమ్మిది సిక్స్ లు ఉన్నాయి. ఇప్పటివరకు ఈ సిరీస్‌లో 48 (19), 45 (34).. ఇప్పుడు 86 (31) పరుగులు చేశాడు. ప్రస్తుతం తను భారతదేశం తరపున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఈ యూత్ సెన్సేషన్ ఈ ఏడాది ప్రారంభంలో ఐపీఎల్‌లో కూడా అదరగొట్టి, ఇప్పుడు అండర్-19 స్థాయిలో ఒకదాని తర్వాత ఒకటి రికార్డులను బద్దలు కొడుతున్నాడు.తన ఇన్నింగ్స్ సమయంలో వైభవ్ సూర్యవంశీ భారత మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, సురేష్ రైనాను బీట్ చేశాడు. భారత తరఫున అత్యంత వేగవంతమైన 50ం స్కోరులో బెస్ట్ స్ట్రైక్ రేట్ సాధించిన ఆటగాడిగా నిలిచాడు. యువరాజ్ సింగ్ 2000లో ఆస్ట్రేలియా అండర్-19పై 25 బంతుల్లో 58 పరుగులు (స్ట్రైక్ రేట్ 232) చేశాడు. రైనా 2004లో స్కాట్లాండ్ అండర్-19పై 38 బంతుల్లో 90 పరుగులు (స్ట్రైక్ రేట్ 236.84) చేశాడు. వైభవ్ సూర్యవంశీ ఇప్పుడు 277.41 స్ట్రైక్ రేట్‌తో ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. అగ్రస్థానంలో భారత వికెట్ కీపర్-బ్యాటర్ రిషభ్ పంత్ ఉన్నాడు. అతను 2016లో నేపాల్ అండర్-19పై 37 బంతుల్లో 78 పరుగులు చేశాడు.రాబోయే మ్యాచ్‌లలో వైభవ్ సూర్యవంశీ సెంచరీ సాధిస్తే, అతను యూత్ వన్డేలలో సెంచరీ చేసిన అతి పిన్న వయస్కుడిగా రికార్డు క్రియేట్ చేస్తాడు. ప్రస్తుతం, సర్ఫరాజ్ ఖాన్ పేరు మీద ఈ రికార్డు ఉంది. అతను 2013లో సౌతాఫ్రికా అండర్-19పై 15ఏళ్ల 338 రోజుల వయస్సులో సెంచరీ సాధించాడు. సూర్యవంశీ సెంచరీ సాధిస్తే, అతను యూత్ వన్డేలలో సెంచరీ చేసిన ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా మారతాడు. బంగ్లాదేశ్‌కు చెందిన నజ్ముల్ హుస్సేన్ శాంటో పేరు మీద ఈ రికార్డు ఉంది. అతను 2013లో శ్రీలంక అండర్-19పై 14 సంవత్సరాల 241 రోజుల వయస్సులో సెంచరీ సాధించాడు.యూత్ వన్డేలలో అత్యంత వేగవంతమైన సెంచరీని పాకిస్తాన్‌కు చెందిన కమ్రాన్ గులామ్ నమోదు చేశాడు. అతను 2013లో ఇంగ్లండ్ అండర్-19పై 53 బంతుల్లో సెంచరీ సాధించాడు. భారత తరఫున, రాజ్ అంగద్ బావా యూత్ వన్డేలలో ఫాస్టెస్ట్ సెంచరీ సాధించాడు. ఈ ఆల్‌రౌండర్ 2022 అండర్-19 ప్రపంచ కప్‌లో ఉగాండాపై 69 బంతుల్లో సెంచరీ చేశాడు. ఆ ప్రపంచ కప్‌ను భారతదేశం గెలుచుకుంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..